

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 18 | డిసెంబర్ | 2025 | పేజీలు : 16






ఓటు వేయడానికి వెళ్లిన సందర్భంలో చంటి పాపను ఎత్తుకున్న కురవి పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ అనిత





## ఓటు కు కదిలిన పల్లెలు

# ఓటెత్తారు....

పర్యావరణహిత గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు

మహబూబాబాద్ లో 88.52 శాతం, హనుమకొండ లో 86.54 జనగామ లో 88.48, ములుగు లో 83.88, భూపాలపల్లిలో 84.02, వరంగల్ లో 88,21 శాతం పోలింగ్ నమోదు

సమస్యాత్మక ప్రాంతాల పై నిఘా

వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాలను, పరిశీలించిన ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిపి, ఎస్ పిలు

చిన్న, చిన్న సంఘటనలు మినహా మూడవ విడత పోలింగ్ ప్రశాంతం



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 17, మేజర్ న్యూస్,** ఉమ్మడి జిల్లాలో బుధ వారం నిర్వహించిన మూడవ విడత పల్లె పోరు పోలింగ్ ప్రశాతంగా ముగిసింది. మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాటు నడుమ ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. వణికించే చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పో లింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామ ఆది వాసులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. కొండలు, గుట్టలుదాటుకుంటూ సుమారు 18 కిలో మిగతా 2లో..

## మైలారం సున్నపు గుహలను సందర్శించిన గుజరాత్ వైద్య బృందం



6లో..

## నర్సాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం మహిళ మృతి



3 లో

# చిల్లరగాళ్లంటూరా!

గెలిపించింది ఎవరో మరిచారా

మంత్రి కొండా సురేఖ వ్యాఖ్య లపై కాంగ్రెస్ నాయకులు ఫైర్

3 లో





వరంగల్ కమిషనరేట్ లో

## ఎన్నికలు ప్రశాంతం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

## సెల్యూట్ పోలీస్..!



3 లో

# ఓటు కు కదిలిన పల్లెలు
# ఓటెత్తారు...







మొదటి పేజీ తరువాయి..

మీటర్లు నడిచి వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో గుత్తికాయ గూడాల్లో ఓటర్ల చైతన్యం ప్రజాస్వామ్య ప్రక్రియలో తమ భాగస్వామ్యాన్ని చాటుకున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. చిన్న పంచాయతీల్లో సాయంత్రం 4 గంటలకే ఫలితాలు వెలువడ్డాయి. గెలిచిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. సమస్యాత్మక , అతి సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అవకతవకలు తావులేకుండా పోలీసులు అన్ని చర్యలు చేపట్టారు. వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ సరళిని జిల్లాల కలెక్టర్లు , ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. క్రిటికల్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళి ని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నేరుగా వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి ని పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. అయితే మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికి ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించారు. పోలింగ్ గంట గంటకు పెరిగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడవ విడత పోలింగ్ కేంద్రాలను జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఎంత మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఎన్నికల సిబ్బంది , పోలీస్ సిబ్బంది గురించి కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సరళి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రంలో సౌకర్యాలు, పోలింగ్ సిబ్బంది హాజరు, భద్రతా ఏర్పాట్లు , పోలింగ్ జరుగుతున్న సరళిని వారు పరిశీలించారు. ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఏదైని సమస్య వస్తే తక్షణమే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ అనంతరం చేపట్టే కౌంటింగ్ ప్రక్రియకు చేపట్టే ఏర్పాట్లను కలెక్టర్లు పరిశీలించారు.

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిపి, ఎస్ పిలు...

గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి గ్రామ పంచాయతీ లో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు ఆయా జిల్లాల ఎస్ పిలు సందర్శించి పరిశీలి ంచారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్ల తో పాటు ఎన్నికలు జరుగుతున్న తీరు తెన్నుల పై అధికారులతో క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. కమిషనరేట్ పరిధిలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు నిర్వహణ కోసం సుమారు 1991 మందికి పైగా పోలీసులను వినియోగించారు.

### గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఓటర్లు...

వరంగల్ జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడవ విడత పోలింగ్ లో పర్యావరణహితంగా అలంకరించిన గ్రీన్ మోడల్ పోలింగ్ కేం ద్రాల్లో ఓటర్లు అహ్లాదకరమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి మండలంలో రెండు చొప్పున హరత పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పచ్చని మొక్కలు పూల అలంకరణ, ప్లాస్టిక్ రహిత సామాగ్రి , పర్యావరణహిత అలంకరణతో ఓటర్లను మైమరపించే అనుభూతిని కల్పించా రు. వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్ చైర్ సౌకర్యం, చిన్న పిల్లల తల్లుల కోసం ప్రత్యేక కుర్చీలు అందుబాటులో ఉంచారు. లంచ్ సమయంలో ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా అరటి ఆకులు,ఎండు విస్తరాకులు ఉపయోగించారు.



### హనుమకొండ జిల్లాలో 86.48 శాతం పోలింగ్ నమోదు...

హనుమకొండ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల మూడవ విడత నాలుగు మండలాల్లో 86.45 శాతం పోలింగ్ నమోదు అయింది. ఆత్మకూర్ మండలంలో 24844 ఓట్లు పోల్ కాగా 87.43 శాతం పోలింగ్ నమోదు అయింది. దామెర మండలంలో 19602 ఓట్లు పోల్ కాగా 89.58 శాతం పోలింగ్ శాతం నమోదు అయింది. నడికూడ మండలంలో 23362 ఓట్లు పోల్ కాగా 85 శాతం పోలింగ్ నమోదు అయింది. నాలుగు మండలా ల్లో మొత్తం 96244 ఓట్లు పోల్ కాగా 86. 45 శాతం పోలింగ్ నమోదు అయింది. .

### వరంగల్ జిల్లాలో 88. 21 శాతం పోలింగ్ నమోదు...



వరంగల్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడవ విడత గ్రామ పంచాయతి పోలింగ్ 88 .21 శాతం నమోదు అయింది. నాలుగు మండలాల్లో మొత్తం 102 గ్రామ పంచాయతీ లు, 89 పోలింగ్ స్టేషన్ లో పోలింగ్ నిర్వహన జరిగినట్లు తెలిపారు. 7 గ్రామ పంచాయతీలు , 137 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని వెల్లడించారు. పోలింగ్ నిర్వహణకు సుమారు 4 వేల మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

### జనగామ జిల్లాలో 88.48 శాతం పోలింగ్ నమోదు...

జనగామ జిల్లాలో 88.48 శాతం పోలింగ్ నమోదు అయింది. జిల్లాలోని దేవరుప్పుల మండలంలో 90.10 శాతం కొడకండ్ల మండలంలో 86. 92 శాతం, పాలకుర్తి మండలంలో 88. 19 శాతం పోలింగ్ నమోదు అయింది . మూడవ విడత జిల్లాలో 88,48 శాతం పోలింగ్ నమోదు అయింది.

### భూపాలపల్లి జిల్లాలో 84.02 శాతం పోలింగ్ నమోదు

భూపాలపల్లి జిల్లాలో 84,02 శాతం పోలింగ్ నమోదు అయింది. మూడో దశలో భాగంగా కాటారం, మహాదేవపూర్ , మహాముత్తారం, మల్హర్ రావు మండలాల్లో పోలింగ్ నిర్వహించారు. 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట ల వరకు దశల వారీగా ఓటింగ్ శాతం పెరిగింది. కాటారంలో 82. 28 శాతం, మహదేవపూర్ లో 84.38 శాతం, మహా ముత్తారంలో 86.42 శాతం, మల్హార్ మడంలో 83.80 శాతం పోలింగ్ నమోదు అయింది.

### ములుగు జిల్లాలో 83. 88 శాతం పోలింగ్ నమోదు

ములుగు జిల్లాలో 83.88శాతం పోలింగ్ నమోదు అయింది. వెంకటాపూర్, కన్నాయిగూడెం, వాజేడు మండలాల పరిధిలో ఓటంగ్ నిర్వహణ కోసం అధికారి యంత్రాంగం పకడ్బంది ఏర్పాట్లు చేసింది, మూడవ విడతల్లో మొత్తం 46 సర్పంచ్ స్థానాలకు గాను నామినేషన్ల ఉపసంహరణ నాటికి 01 స్థానం ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 45 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. 408 స్థానాలకు 79 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిని మినహాయిస్తూ 329 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మూడు మండలాల వ్యాప్తంగా 53,918 ఓటర్లు ఉండగా వారిలో 45,228 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మూడవ విడతలో 83. 88 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

### మహబూబాబాద్ జిల్లాలో 88.52 శాతం పోలింగ్ నమోదు

మహబూబాబాద్ జిల్లాలో 88.52 శాతం పోలింగ్ నమోదుఅయింది. జిల్లాలో మూడవ విడత పోలింగ్ డొర్నకల్ మండలం 91.11 శాతం పోలింగ్ నమోదు అయింది , గంగారం మండలంలో 84.98 శాతం పోలింగ్ నమోదు అయింది, కొత్తగూడె మండలంలో 83.41 శాతం పోలింగ్ నమోదు అయింది , కురవి మండలంలో 87.73 శాతం పోలింగ్ నమోదు అయింది. మరిపేడ మండలంలో 89.92 శాతం పోలింగ్ నమోదు అయింది. సిరోల్ మండలంలో 90.12 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలో జిల్లాలో 88.52 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.















# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్









### మూడో విడతలో 83.88 శాతం పోలింగ్

### సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్ సక్సెస్

ములుగు, డిసెంబర్ 17 (మేజర్ న్యూస్): జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసింది. మూడు విడతలలోనూ ఎన్నికలు సజావుగా కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మూడవ విడత పోలింగ్ బుధవారం ఉదయం 7గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. వాజేడు లో విపరీతమైన మంచు కురుస్తున్నప్పటికీ చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. వెంకటాపురం, కన్నాయిగూడెం, వాజేడు మండలాల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మూడవ విడతలో మొత్తం 46 సర్పంచ్ స్థానాలకు గాను, నామినేషన్ల ఉపసంహరణ నాటికే 01 స్థానం ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 45 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 408 వార్డు స్థానాలకు గాను 79 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిని మినహాయిస్తూ, 329 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మూడు మండలాల వ్యాప్తంగా 53,918 ఓటర్లు ఉండగా వారిలో 45,228 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని మూడవ విడతలో 83.88 శాతం పోలింగ్ నమోదయిందని తెలిపారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఓ ఎస్ డి తో కలిసి పరిశీలించారు. ఎన్నికలు జరిగిన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించగా సమస్య ఆత్మక గ్రామాల్లో పోలింగ్ విజయవంతమైంది. మొదటి విడత ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ 11న గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూర్ నాగారం మూడు మండలాలలోని 39 సర్పంచ్ స్థానాలకు, 287 వార్డు మెంబర్స్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించామని , మూడు మండలాల వ్యాప్తంగా 60,361 ఓటర్లు ఉండగా వారిలో 47,472 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని మొదటి విడతలో 78.65 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందని వివరించారు. రెండవ విడత ఎన్నికలలో భాగంగా డిసెంబర్ 14వ తేదీ న ములుగు, వెంకటాపూర్, మల్లంపల్లి మూడు మండలాలలోని 37 సర్పంచ్ స్థానాలకు, 315 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించామని మూడు మండలాల వ్యాప్తంగా మొత్తం 54,949 ఓటర్లు ఉండగా వారిలో 45,565 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని రెండవ విడతలో 82.93 శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 1306 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ఓటు హక్కు పై అవగాహన



కల్పించి, వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐడీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ తెలిపారు. మొదటి విడత లో పోలింగ్ 78.65 శాతం, రెండో విడతలో పోలింగ్ 82.93 శాతం నమోదు కావడంతో, పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మూడు విడతలలోనూ పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు అలాగే శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం ప్రజల సహకారం వల్లనే సాధ్యమైందని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు చూపిన బాధ్యతాయుత ప్రవర్తన ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.

## వరంగల్ కమిషనరేట్ లో ఎన్నికలు ప్రశాంతం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, డిసెంబర్ 17 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడు విడతలు గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అభ్యర్థులు, ప్రజలతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు గాను డిసిపి నుండి హోంగార్డు స్థాయికి చెందిన వారు మొత్తం 2వేలకు పైగా పోలీసులు విధులు నిర్వహించారని, ఎన్నికల తేదీలు ఖరారైన నాటి నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కఠినముగా ఎన్నికల నిబంధనలను అమలు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కమిషనరేట్ పరిధిలో మొత్తం ఏడు చెక్పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లోను ముమ్మరంగా తనిఖీ నిర్వహించడం ద్వారా 6లక్షల74వేల రూపాయలతో పాటు,128 కేసుల్లో సుమారు 12లక్షల42 వేల రూపాయల విలువ గల మద్యం సీసాలు, 49కేసుల్లో ఒక లక్ష 27వేల రూపాయల విలువగల 343 లీటర్ల గుడుంబాతో పాటు ఒక లక్ష 23వేల రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎన్నిక సందర్భంగా లైసెన్స్ కలిగి ఉన్న మొత్తం 156 తుపాకులను స్వాధీనం చేసుకోవడంతో పాటు, గతంలో ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీ షీటర్లు, అనుమానస్పద వ్యక్తులకు సంబంధించి 432 కేసుల్లో మొత్తం 2,638 మందిని బైండోవర్ చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

## సెల్యూట్ పోలీస్..!

చెన్నరావుపేట, డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలం బోజేరువు గ్రామంలోని పోలింగ్ కేంద్రం వద్ద విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ పని తీరుకు ప్రజలు సెల్యూట్ పోలీస్ అన్న అని మెచ్చుకుంటున్నారు. గ్రామానికి చెందిన ఓ పండు ముసలావిడ ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని గమనించిన హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ ఆమెను తన భుజాలపై పోలింగ్ కేంద్రంలోకి మోసుకు వెళ్లారు. ఈ దృశ్యం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుంది.

## చిల్లరగాళ్లంటూరా!

### గెలిపించింది ఎవరో మరిచారా

### మంత్రి కొండా సురేఖ వ్యాఖ్య లపై కాంగ్రెస్ నాయకులు ఫైర్

వరంగల్ టౌన్, డిసెంబర్ 17, మేజర్ న్యూస్, గెలిపించింది ఎవరో మరిచి చిల్లరగాళ్లంటారా అని పిసిసి సభ్యుడు నల్గొండ రమేష్ అన్నారు. బుధవారం పిసిసి సభ్యులు నల్గొండ రమేష్ మాట్లాడుతూ చిల్లర గాళ్లంటూ సీనియర్ల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడడం సరికాదన్నారు. వైఎస్ ఆర్, బీఆర్ ఎస్ , కాంగ్రెస్ అంటూ పార్టీలు మారింది ఎవరో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. పట్టిన జెండా విడవకుండా 40 ఏండ్లుగా పార్టీ కోసం పని చేస్తున్నామని చిల్లరగాళ్లంటూ సినియర్ల మనోభావాలను దెబ్బతీసిన మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు.

## నర్సాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం మహిళ మృతి



వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంములుగు జిల్లా వెంకటాపూర్ మం డలం లోని నర్సాపూర్ గ్రామ శివారులో మూలమలుపు వద్ద మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్ఐ చల్లా రాజు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి సింగరేణి లో ఉద్యోగం చేస్తున్న అల్వాల దేవేందర్ తన సొంత గ్రామమైన నర్సంపేట మండలం గురిజాలకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చి, తిరిగి వెళ్తున్న క్రమంలో నర్సాపూర్ మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతడి భార్య అపర్ణ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్



వరంగల్, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో జరుగుతున్న మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి జరుగుతున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ మూడవ విడతలో నర్సంపేట, ఖనాపూర్, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లోని గుర్తించిన 110 సేన్సిటివ్, 282 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నేరుగా వెబ్కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే, ఈ నాలుగు మండలాలకు సూక్ష్మ పరిశీలకులను (మైక్రో అబ్జర్వర్లు) నియమించి, పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మల్హార్, డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య : మూడో దశలో మల్హార్ మండలం లో జరుగుతున్న గ్రామ పంచాయతీ పోలింగ్ ప్రక్రియను బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడారు గుర్తించిన 35 క్రిటికల్ మరియు సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మల్హార్ మండలంలో 11 మొత్తం 35 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు.అలాగే 32 మంది సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శాయంపేట, దామెర మండలాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

పరకాల, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: శాయంపేట, దామెర మండల కేంద్రాల్లోని గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం పరిశీలించారు. శాయంపేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించి పోలింగ్ సరళి, ఓటింగ్ శాతం గురించి ఎన్నికల




అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా దామెర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వివరాలను ఎన్నికల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఆయా మండలాల్లో రెండువేలకుపైగా ఓటర్లు ఉన్న పెద్ద గ్రామ పంచాయతీలు ఉన్నచోట్ల నాలుగు టేబుల్స్ వేసి కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ కేంద్రాలలో ప్రారంభమయ్యే కౌంటింగ్ ప్రక్రియను అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు.ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ కు



సంబందించిన అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట డి ఆర్ డి ఓ మేన శ్రీను, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, మండల ప్రత్యేకాధికారులు జయంతి, బాలరాజు, ఎంపీడీవోలు ఫణి చంద్ర, కల్పన, తహసిల్దార్లు ప్రవీణ్ కుమార్, జ్యోతి వరలక్ష్మి దేవి, అధికారులు పాల్గొన్నారు.



# పోలింగ్ తీరును, ఏర్పాట్లను పరిశీలించిన అబ్జర్వర్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: మూడవ విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా కొనసాగుతుందని ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్,జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో దేవరుప్పుల, పాలకుర్తి మండలం లో పలు పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్, కలెక్టర్ బుధవారం సందర్శించిఓటింగ్ సరళిని,పోలింగ్ ఏర్పాట్లు,





ఓటు వేసేందుకు ఏర్పాటుచేసిన ఓటింగ్ కంపార్ట్మెంట్, లైటింగ్, తాగునీరు, ఫస్ట్ ఎయిడ్, తదితర వివరాలను అలాగే పోలింగ్ కేంద్రాల పరిధిలో పరిస్థితులు, శాం తి భద్రతలు తదితర అంశాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి, ఓట్ల లెక్కింపునకు సంబంధించిన సూచనలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు సంబంధిత అధికారులకు, పోలీస్ సిబ్బందికి పలు సూచనలను చేశారు. కార్యక్రమం లో ఆర్డీ ఓ, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.





# ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు

**దశలవారీగా పెరిగిన ఓటింగ్ శాతం**

**ఎన్నికల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: మూడో విడత జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని జిల్లాలో నిర్వహించినరెండో సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల మూడో దశ పోలింగ్ విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మూడవ దశలో కాటారం, మహాదేవ్పూర్, మహాముత్తారం, మల్హర్రావు మండలాల్లో పోలింగ్



నిర్వహించగా, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు దశలవారీగా ఓటింగ్ శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. మూడో దశలో మొత్తం సగటు 84.02 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. కాటారంలో 82.28, మహదేవపూర్ లో 84.38, మహా ముత్తారంలో 86.42, మల్హార్ లో 83.80 పోలింగ్ జరిగినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ను విజయవంతం చేయడంలో సహకరించిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి, పోలీస్ యంత్రాంగానికి, పాత్రికేయులకు శాంతియుతంగా ఓటు



హక్కు వినియోగించుకున్న జిల్లా ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పూర్తవడం ప్రజల సహకారం వల్లనే సాధ్యమైందని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా ప్రజలు చూపిన బాధ్యతాయుత ప్రవర్తన ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.






## భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులతో**

**సమావేశం నిర్వహించిన మేయర్, కమిషనర్**

**త్వరలో అధికారులతో 2 వర్క్ షాప్ ల ఏర్పాటు కు చర్యలు**

వరంగల్ టౌన్, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: నగరం లో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక లు రూపొందించాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధా న కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో డబ్ల్యూఆర్ఐ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నర్చరింగ్ నైబర్ వుడ్ ఛాలెంజ్ లో భాగం గా నగరం లో 0- 5 సం. మద్య వయస్సు గల పిల్లల మానసిక వికాసం పక్వత కోసం అందుకు అనువైన కార్యక్రమాలకు డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు రూపకల్పన చేయాలని అన్నారు. డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు దేశం లోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన కార్యక్రమాల కు సంబంధించిన ఫొటోలు వీడియో లను మేయర్ కమిషనర్ లకు చూపించారు,ఈ సందర్భం గా నగరం లో చేపట్టడానికి అవకాశం ఉన్న అంశాలను చర్చించారు. అనంతరం మేయర్ ఏర్పాటు ను వివరిస్తూ అధికారులను ప్రధాన భాగస్వామ్యం చేస్తూ రెండు వర్క్ షాప్ లు నిర్వహించి అవగాహన కలిగించి అందుకు తీసుకోవాల్సిన స్టెప్స్ పై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ, ఈ ఈ రవి కుమార్, డి ఈ కార్తీక్ రెడ్డి, డబ్ల్యూ ఆర్ ఐ ప్రతినిధులు సోహాని గుప్తా ,ఎలెన్ వి ఎల్ ఎఫ్ ఫౌండేషన్ ప్రతినిధి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఎస్పీ



మహదేవపూర్ డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: మహదేవపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ సందర్శించారు. మండల





కేంద్రంలోని ఎన్నికల కౌంటింగ్ హాలు ను పరిశీలించి పలు సూచనలు చేసారు.ఎన్నికలు జరుగుతున్న విధానాన్ని రిటర్నింగ్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ హాల్లో ఓట్ల లెక్కింపు విధానాన్ని పరిశీలించి అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులతో ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. మండలంలో 144 సెక్షన్ ఉందని ప్రజలు గుంపులుగా ఉండరాడని ప్రజలు పోలీసు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అధిక సంఖ్యలో ప్రజలు ఉండకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. మూడో విడత పంచాయతీ ఎన్నికలు మహాదేవపూర్ మండలంలో సజావుగా సాగిందని ఎన్నికలకు సంహారించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ పోలింగ్ అధికారి ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసిల్దార్ రామారావు, అడిషనల్ ఎస్పీ నరేష్,



సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు పవన్ కుమార్, సాయి శశాంకు లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు



హనుమకొండ, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ హనుమకొండ జిల్లాలోని నాలుగు మండలాల్లో బుధవారం ప్రశాంతంగా జరిగినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. జిల్లాలో మూడో విడత ఎన్నికలలో భాగంగా ఆత్మకూరు, దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరిగిందని పేర్కొన్నారు. నాలుగు మండలాల్లో పోలింగ్ శాతం 86.45 నమోదైనట్లు తెలిపారు. ఆయా మండ లాల పరిధిలో ఓటు హక్కు ను వినియోగిం చుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటవరకు పోలింగ్ జరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ కేంద్రాలలో సర్పంచ్, వార్డు స్థానాలకు పోలైన ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. అభ్యర్థుల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను ఎన్నికల అధికారులు మొదలుపెట్టారు. వార్డులు, సర్పంచ్ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు.

**మూడో విడత మండలాల్లో ప్రశాంతంగా పోలింగ్**

**నాలుగు మండలాల్లో 86.45 శాతం పోలింగ్ నమోదు**

**హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

### మండలాల వారీగా పోలైన ఓట్లు

ఆత్మకూర్ మండలంలో 24844 ఓట్లు పోల్ కాగా 87.43 పోలింగ్ శాతం నమోదయ్యింది. దామెర మండలంలో 19602 ఓట్లు పోల్ కాగా 89.58 పోలింగ్ శాతం, నడికూడ మండలంలో 23362 ఓట్లు పోల్ కాగా 85 పోలింగ్ శాతం, శాయంపేట మండలంలో 28436 ఓట్లు పోల్ కాగా 84.74 పోలింగ్ శాతం నమోదయింది. ఈ నాలుగు మండలాల్లో మొత్తం 96244 ఓట్లు పోల్ కాగా 86.45 పోలింగ్ శాతం నమోదు అయినట్లు కలెక్టర్ తెలిపారు.

మూడు విడతలు ప్రశాంతం

గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించగా జిల్లాలో మూడు విడతల ఎన్నికలు ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మొదటి విడత ఎన్నికలు ఈ నెల 11వ తేదీన, 14న రెండో విడత ఎన్నికలు జరిగాయి. గ్రామపంచాయతీలకు మూడో విడత ఎన్నికలు బుధవారం 17వ తేదీన జిల్లాలోని నాలుగు మండలాల్లో ప్రశాంతంగా ముగిశాయి. హనుమకొండ జిల్లాలో తొలి విడత లో భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగగా, రెండో విడతలో ధర్మసాగర్, హసన్ పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఎన్నికలు జరిగాయి. మూడో విడతలో జిల్లాలోని ఆత్మకూరు, దామెర, నడికూడ, శాయంపేట మండలాలకు సంబంధించిన గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మూడు విడతల్లో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేయడంతో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయినట్లు తెలిపారు.



## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**


**వరంగల్ ఓ సిటీలోని క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన కొండా మురళీధర్ రావు**



వరంగల్ టౌన్, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరం తరం కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపా డుకుంటామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఓ సిటీ క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజలు క్యాంప్ ఆఫీస్ చేరుకుని తమ సమస్యలను విన్నవించారు. వారి సాధక బాధకాలను సహృదయంతో విన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సంబంధిత అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మా ట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ఏలాంటి పైరవీలు చేయకుండా ఆఫీస్ కి వచ్చి తనను నిర్భయంగా సంప్రదించవచ్చని ప్రజలకు స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వాలు మారిన ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని భుజాన పార్టీ జెండా మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న టువంటి కార్యకర్తలకు సరైన గుర్తింపు వచ్చేలా వారికి కావలసిన పదవులను దక్కేలా చేస్తానని ఈ సందర్భంగా కొండా మురళి తెలి పారు. అం దరం కలిసి మెలిసి ఉండాలని ఐక్యమత్యం చాటాలన్నారు. కార్యకర్త లకు నాయకులకు పార్టీ పరంగా గౌరవ మర్యాదలు దక్కే విధంగా తాను పాటు పడతానని ఈ సందర్భంగా తెలిపారు. కొండా దం పతులు వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా రని ఎలాంటి ఆపద సమయాల్లోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని తెలిపారు.

## మైలారం సున్నపు గుహలను సందర్శించిన గుజరాత్ వైద్య బృందం

గణపురం రూరల్, డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలంలోని మైలారం సమీపంలో ఉన్న సున్నపు గుహలను బుధవారం గుజరాత్ కు చెందిన కంటి వైద్య నిపుణుల బృందం సందర్శించారు. స్థానికుల సహకారంతో గుహ లోపలి భాగాలను పరిశీలించారు. అనంతరం గుహల చరిత్రను విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. సహజంగా ఏర్పడిన సున్నపు గుహలు అద్భుతంగా ఉన్నాయని వారు ఈ సందర్భంగా అన్నారు. గుహ లోపలి భాగంలో సహజ సిద్ధంగా ఏర్పడ్డ చిత్రాలను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. మరోసారి గుహలను సందర్శిస్తామని వారన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత ఎన్నికలు



మహాదేవపూర్, డిసెంబర్ 17.మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి మండలంలో 84.38, శాంతం పోలింగ్ జరిగింది. మండలంలోని 18 గ్రామపంచాయతీలో ఎన్నికలు జరగగా మండలంలో అత్యధికంగా మద్దులపల్లి గ్రామపంచా యతీలో 94.59శాంతం పోలవగా



### మండలంలో 84 శాతం పోలింగ్

అత్యల్పంగా మహాదేవపూర్ లో 77. 32% ఓట్లు పోలైనట్టు అధికారులు తెలిపారు. బెంగళూరు గ్రామపంచాయతీలో 87.20బేగు ళూరు. గ్రామపంచాయతీలో 87.23శాంతం,బొమ్మాపూర్ లో ఏనుబై ఎనిమిది శాంతం, బ్రమ్మనపల్లి లో 88,ఎలికేశ్వరంలో 92,ఎనకాపల్లి లో 83శాంతం, కుదు రుపల్లి లో 93,రాపెల్లి కోట లో 92,సూరారం లో 77,అంబట్ పల్లి లో 87,పెద్దంపేట లో 92శాంతం పోల్ ఐనట్లు అధికారులు తెలిపారు.ఈ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చెసుకోకుండా ఏ ఎస్పీ






నరేష్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంకులు భారీ బందోబస్తు చేపట్టారు. ఉదయం ఏడు గంటలనుండి గ్రామ పంచాయతీలల్లో పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు భారీగా తరలివచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు.



# ఏబిసి నూతన యూనిట్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
### కుక్కల శస్త్ర చికిత్స కేంద్ర సందర్శన
### హన్మకొండ పరిధి లో నిర్మించిన సి సి రోడ్ల పరిశీలన

హసన్పర్తి, డిసెంబర్ 17 ,మేజర్ న్యూస్ సూర్య : అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబిసి) కేంద్రం లో నూతన యూనిట్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం హసన్ పర్తి సమీపం లో బల్దియా నిర్వహిస్తున్న ఏ బి సి కేంద్రం తో పాటు హన్మకొండ పరిధి లో ఇటీవల నిర్మించిన సి సి రోడ్ లకు బిల్లు చెల్లింపుల కోసం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా ఏ బి సి లో నూతనం గా 50 కెన్నెల్స్ సామర్థ్యం తో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించి మాట్లాడుతూ కుక్కలకు ఎక్కువ మొత్తం లో శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి వీలుగా కొత్త షెడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే అట్టి షెడ్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని,డాగ్స్ షెడ్ ను పరిశుభ్రం గా ఉంచడం తో పాటు వాటికి వినియోగించే వాక్సిన్ లను హైజినిక్ వాతావరణంలో నిల్వ చేయాలన్నారు. అనంతరం హన్మకొండ పరిధి లోని 56 వ డివిజన్ పరిమళ కాలనీ,60 వ



డివిజన్ టీచర్స్ కాలనీ ఫేజ్ - 2, తో పాటు 61 వ డివిజన్ ప్రశాంత్ నగర్ డాక్టర్ కాలనీ, 49 వ డివిజన్ జూలై వాడ ప్రాంతాల్లో నిర్మితమైన సి సి రోడ్ లను కొలతలు వేసి పరిశీలించి నిర్మాణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమం లో ఈఈ రవి కుమార్, డిఈ లు సారంగం, రవి కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





# హస్తం పార్టీ దెబ్బకు కారు పార్టీ కుదేలు

### కన్నాయిగూడెంలో కాంగ్రెస్ పార్టీ హవా
### ప్రశాంతంగా ముగిసిన 3వ విడత ఎన్నికలు

కన్నాయిగూడెం, డిసెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో 10 సర్పంచ్ స్థానాలకు 41 మంది సర్పంచ్ అభ్యర్థులు, 61వార్డు స్థానాలకు 133మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మండలంలో 90 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.కన్నాయిగూ డెం మండలం ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఎస్ఐ స్థాయి అధికారి మరియు సివిల్, సీఆర్పీఆఫ్ సిబ్బంది బందోబస్తు విధుల్లో నియమించారు.ఉదయం 7గంటలకు ప్రారంభమయిన పోలింగ్ మధ్యాహ్నం 1గంట వరకు 82.78% శాతం నమోదు అయినట్లు మండల ఎన్నికల అధికారి ఎంపీడీఓ అనిత తెలిపారు.ముప్పనపల్లి గ్రామ పంచాయతీ అభ్యర్థిగా తిప్పనపల్లి లస్మయ్య ఒక్కరే నామినేషన్ వేయడంతో సర్పంచ్ ఏకగ్రీవం కావడంతో,2వార్డులకు మాత్రమే ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ అభ్యర్థి







కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జాడి రాంబాబు గెలుపొందారు. కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి పీరీల సురేష్ గెలుపొందారు. ఇక్కడ 4గురు అభ్యర్థులు బరిలో ఉండగా 68 ఓట్ల మెజార్టీతో సురేష్ గెలుపొందగా, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. 8వార్డుల్లో 4స్వతంత్ర, 4కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు. ఐలాపూర్ గ్రామంలో 513 మంది ఓటర్లు ఉండటమే గమనార్హం...కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీకి 4 అభ్యర్థులు పోటీ చేయగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అగ్గు రోజ -వెంకటేష్ ప్రత్యర్థి అభ్యర్థులకు చుక్కలు చూపెడుతూ 208 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు.కంతనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా చింత చంద్రయ్య గెలుపొందారు..సర్వాయి గ్రామపంచాయతీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కోరం రాజు గెలుపొందారు.చింతగూడెం గ్రామపంచాయతి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అల్లెం అనిత నర్సింహా రావు గెలుపొందారు. గూర్రేవుల గ్రామపంచాయతి సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అంబాల సౌజన్య-శ్రీకాంత్ గెలుపొందారు. తుపాకులగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ బలపరిచిన పీరీల స్వప్న -ప్రేమ్ గెలుపొందారు..ఏటూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కుర్సం రమాదేవి నాగరాజు గెలుపొందారు..



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



పాలకుర్తి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: పాలకుర్తి మండలంలోని తొర్రూర్ (జె) గ్రామ పంచాయతీ, బొమ్మెర గ్రామ పంచాయతీల పరిధిలోని పోలింగ్ స్టేషన్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు.పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును, పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణను, ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఓటర్ల క్యూలైన్ నిర్వహణ, తాగునీరు,శౌచాలయ సదుపాయాలు, వృద్ధులు, దివ్యాంగులకు ర్యాంపులు, భద్రతా ఏర్పాట్లు, లైటింగ్ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, శాంతియుతంగా జరగాలని ఆదేశించారు.

### వరి కొయ్యలని తగలబెట్టడం పంట నష్టానికి దారి తీస్తుంది
### తొర్రూరు మండల వ్యవసాయ అధికారి డి. రామ నర్సయ్య



తొర్రూర్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : రైతులు పొలాల్లో వరి కోయాలను తగలబెట్టడం వల్ల పంట నష్టం వాటిల్లుతుందని తొర్రూరు వ్యవసాయ అధికారి డి రామ నర్సయ్య అన్నారు. బుధవారం చర్లపాలెం గ్రామ శివారులో రైతులు తమ పొలంలోని వరి కొయ్యల గడ్డిని తగలబెట్టడం చూసి అక్కడి పంట పొలాలకు చేరుకొని మంటలను ఆర్పీ అక్కడ రైతులతో పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేయడం జరిగింది. వరి కోయ్యలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరుగుతుందని అదేవిధంగా భూమిలో సేంద్రీయ పదార్థాలు తగ్గి పంట దిగుబడి తగ్గుతుందని తెలిపార. ఈ యొక్క పంట వ్యర్థాలు త్వరగా మురగడం కొరకు సూపర్ ఎరువులను పంట పొలాల్లో చల్లుకోవడం వల్ల గడ్డి త్వరగా మురుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మూడవ విడత పోలింగ్



### మూడవ విడత గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో మూడవ విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.గ్రామపంచాయతీ మూడవ విడత పోలింగ్ నేపథ్యంలో బుధవారం వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద నర్సంపేట మండలం లక్నేపల్లి ఇటుకాలపల్లి పోలింగ్ కేంద్రాలు, ఖనాపూర్ మండలం ఖనాపూర్, రాగంపేట పోలింగ్ కేంద్రాలు, చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి, తిమ్మరాయనిపహాద్ పోలింగ్ కేంద్రాలు, నెక్కొండ మండలం రెడ్లవాడ, ఆలంఖానిపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలతో పాటు పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలు, సిబ్బంది డ్యూటీల అమలు, పోలింగ్ సాగుతున్న విధానం, భద్రతా చర్యలు వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. సమర్థవంతమైన పోలింగ్ నిర్వహణకు సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో ఏ విధమైన నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని, ప్రతి ఓటరికి సౌకర్యవంతమైన, అంతరాయం లేని వాతావరణం కల్పించడం సిబ్బందిపైనున్న ప్రధాన బాధ్యత అని అన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, పారదర్శకత, నిబంధనల ఖచ్చితమైన అమలు అత్యంత ఔచిత్యం కలదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటింగ్ శాతం పెంచాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ఎన్నికల సూచనల మేరకు జిల్లాలోని నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొదటి, రెండవ విడతలలో హరిత పోలింగ్ కేంద్రాలలో మిగతా పోలింగ్ కేంద్రాల కంటే సుమారు 3 శాతం పోలింగ్ పెరిగిందని, గ్రీన్ పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వల్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతోందని, తద్వారా పోలింగ్ శాతం మరింత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.మూడవ విడతలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామని,నాలుగు మండలాల్లోని 110 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు మొత్తం 282 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు గాను 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని, ఇతర పోలింగ్ స్టేషన్లలో వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా ఎప్పటికపుడు పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.మొదటి విడత లో పోలింగ్ 86 శాతం, రెండో విడతలో పోలింగ్ 88 శాతం నమోదు కావడంతో, పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నాలుగు మండలాల్లో మొత్తం 102 గ్రామపంచాయతీలు, 809 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ నిర్వహణ జరుగుతోందని అన్నారు. 7 గ్రామపంచాయతీలు, 137 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని వెల్లడించారు.పోలింగ్ నిర్వహణకు సుమారు 4 వేల మంది సిబ్బందిని నియమించామని, ఇందులో 1500 మంది పోలీస్ సిబ్బంది, 2400 మంది పోలింగ్ అధికారులు, మైక్రో అబ్సర్వర్ల ,ఇతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం 2 నుండి కౌటింగ్ ప్రారంభమవుతుందని, ముందుగా వార్డు సభ్యుల కౌంటింగ్ , తర్వాత సర్పంచ్ కౌంటింగ్ జరుగుతుందని అన్నారు. మేజర్ గ్రామపంచాయతీలలో త్వరగా ఫలితాలు వచ్చేలా ఎక్కువ టేబుల్స్ ఏర్పాటు చేసి ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆర్వోలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.మూడవ విడతలో 809 వార్డ్ స్థానాలను కౌంటింగ్ ఫలితాలు త్వరితంగా ఇచ్చుటకుప్రణాళికలు సిద్ధం చేశామని,బిఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ మరియు కౌంటింగ్ జరుగుటకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రాం రెడ్డి, ఆర్డీఓలు ఉమారాణి, సుమా, నోడల్ అధికారులు, ఎంపిడీవోలు, తహశీల్దార్లు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.





# వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచండి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 17 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్, 6వారల సైబర్ అవగాహన కాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ ఆధ్వర్యం లో బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో సైబర్ నేరాలపైనా పోస్టర్ లను విడుదల చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్వర్డ్లు, బ్యాంక్ వివరాలు, ఓటిపి లను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు. అపరిచిత లింక్లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్మెంట్లను తెరవవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, బెదిరింపుల గురించి భయపడవద్దని అన్నారు. డబ్బును బదిలీ చేయమని లేదా నగదు తీసుకుని ఇవ్వమని కోరే అభ్యర్థనలను విశ్వసించవద్దని పేర్కొన్నారు. మీరు ఏదైన మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్, రీరీరీ.ఛిడ్భుటఛిటజీర్ఖు.జౌఠి.జీ్న, క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫిక్, విద్యుత్ శాఖ డిఈ నాగేశ్వర రావు, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 22 న సర్పంచ్, వార్డు సభ్యుల పదవి ప్రమాణ స్వీకారం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 22వ తేదీన గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ లుగా గెలుపొందిన అభ్యర్థుల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు ఇందుకు సంబంధిత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# ప్రశాంతంగా పూర్తయిన మూడో విడత ఎన్నికలు



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లాలో నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పటిష్టమైన పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలపడం జరిగింది . బుధవారం వెంకటాపురం, మండలం లో ఎన్నికల సరళిని పరిశీలించిన ఎస్పీ, వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్లను సందర్శించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరిగిందని, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటునాగారం ఏఎస్పీ, ఓఎస్డీ, స్థానిక సీఐ ముత్యం రమేష్, ఎస్ఐ కె. తిరుపతిరావు, ప్రత్యేక పోలీస్ బృందాలు పాల్గొన్నారు.





# గెలుపొందిన సర్పంచ్ లు వీరే



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 17, మేజర్ న్యూస్, మూడో విడత ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ వివరాలను అధికారులు ప్రకటించారు. ఖానాపూర్ మండలం కీర్యతండ సర్పంచ్ గా బోడ విజయ, చెన్నారా వుపేట మండలం గొల్లభామ తండ సర్పంచ్ గా గుగులోతు బాలు, ఖానాపూర్ మండలం చిలకమ్మతండ సర్పంచ్ గా ధారావత్ మంజుల, ఖానాపూర్ మండలం డాబిర్పేట్ సర్పంచ్ గా ధనసరి సురేష్, చెన్నారావు పేట మండలం అమృతండా సర్పంచ్ గా బోడ వీరసింగ్, నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ బానుతు అనిత, దేవుని తండా సర్పంచ్ గా భానోతు వాగ్య, నక్కలగుట్ట తండ సర్పంచ్ గా బానోతు రవీందర్, టేకులకుంట తండా సర్పంచ్ గా మాలోతు విజయ, వెంకనాయక్ తండ సర్పంచ్ గా మల్లుధరవాత్ , ఖానాపూర్ మండలం బాలుతండా సర్పంచ్ గా బానోతు సునీత , నెక్కొండ మండలం పిటకల బోర్డు తండా సర్పంచ్ గా బదవత్ సూర్య, చెన్నారావుపేట మండలం తోషనగడ్డ తండా భానుతు శారద, నెక్కొండ మండలం నెక్కొండ తండా సర్పంచ్ బానోతు రవికుమార్, సాయిరెడ్డిపల్లి బండారిపల్లి సర్పంచ్ గా వినయ్ కుమారి, గుట్టకొండ సర్పంచ్ గా భూక్య జనార్ధన్, చెన్నారావుపేట మండలం పులైబోడు తండా సర్పంచ్ భూక్య బద్రి , కల్ నాయక్ తండా సర్పంచ్ గా లావుడ్య తిరుపతి, సూర్యాపేట తండా ధరావత్ ఈరి, బాపునగర్ మాలోతు రామచంద్ర, ఖానాపూర్ మండలం అయోద్య నగర్ కూస విమల, రంగాపూర్ పిండే అనూష, మనుబోతుల గడ్డ అంబోతు శ్రీలత, బండమీద మామిడి తండా సర్పంచ్ గా బోడ రమేష్, నర్సంపేట మండలం రాజేశ్వరిరావుపల్లె సర్పంచ్ గా బొజ్జ సుమత్, ఖానాపూర్ మండలం చిలకమ్మనగర్ సర్పంచ్ గా బాధరబోయిన నరేష్, రాగంపేట సర్పంచ్ గా ఎలగందుల రాజు, భద్రుతండ సర్పంచ్ గా బానోతు వీరన్న, వేప చెట్టుతండా మూడు దేవేందర్ కొడిమట్టు తండా లకవత్ వసంద, చెన్నారావుపేట మండలం 16 చింతల తండా సర్పంచ్ గా బానోతు విక్రమ్ , బోడ మాణిక్యం తండా సర్పంచ్ గా భూక్య ఉమా, ధర్మతండా సర్పంచ్ గా బోడ రవి, గొల్లపల్లి సర్పంచ్ గా గుగులోతు నేల కందిగడ్డ తండా సర్పంచ్ గా సహదేవుడు జ్యోతి, బోజేరు సర్పంచ్ గా కుసుమ సతీష్, పత్తినాయక్ తండ సర్పంచ్ గా బానోతు పాట్ని, శంకరం తండా సర్పంచ్ గా భూక్య లావణ్య , నెక్కొండ మండలం హరిచంద్ర తండా సర్పంచ్ గా జాటోతు విజయ, మహబూబ్ నాయక్ తండ సర్పంచ్ గా బానోతు మంజుల, రెడ్యానాయక్ తండ అంగోత్ ఉమా , సితారాంపురం కట్కూరి విజయలక్ష్మి , అజ్మీర్ మంగ్య తండా సర్పంచ్ గా మాలోతు వెంకట్ లు గెలుపొందారు.



## బొట్ల ప్రశాంత్‌కు అభినందనలు తెలిపిన ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

ములుగురూరల్, డిసెంబర్ 17, ( మేజర్ న్యూస్ సూర్య) :ములుగు మండలం జాకారం గ్రామంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్గా విజయం సాధించిన బొట్ల ప్రశాంత్ ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధి కి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు. బొట్ల ప్రశాంత్ మాట్లాడుతూ, గెలుపుకు సహకరించిన జాకారం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సీనియర్ కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ అండ




ములుగురూరల్, డిసెంబర్ 17 ( మేజర్ న్యూస్ సూర్య ): ములుగు మండలంలోని పత్తిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పర్ష సారంగం అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలిచారు. రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా మార్గనిర్దేశంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్ ధరావత్ సరిత – సారయ్య, ఉప సర్పంచ్ పోరిక భద్రు నాయక్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు కలిసి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబానికి రూ.10 వేల నగదు సహాయం తో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. మంత్రి సీతక్క నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు.

## అయ్యప్ప దీక్షలో ఉన్న సర్పంచ్ కి సన్మానం



చిట్యాల, డిసెంబర్ 17 మేజర్ న్యూస్: అయ్యప్ప దీక్ష మాలలో ఉండి సర్పంచ్ గా గెలుపొందిన అభ్యర్థికి బుధవారం అయ్యప్ప భక్తులు సన్మానించారు. మండలంలోని గోపాలపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి గొర్రె శశికుమార్ గెలుపొందగా ఆయనకి అయ్యప్ప భక్తులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు గొల్ల సతీష్, గుండ మణికుమార్, సాద సదానందం, తాటిపెల్లి శ్రీనివాస్, గోపగాని స్వామి, చిలుకల తిరుపతి, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.










# అమెరికా మారథాన్ లో బుర్ర లాస్య గౌడ్ ప్రతిభ

**21 కిలోమీటర్ల పోటీలో పథకం సాధించిన లాస్య**

**21 సంవత్సరాలకే ఐసిసి కోచ్ లెవెల్ వన్ సర్టిఫికెట్**

**అభినందించిన అలాభామా యూనివర్శిటీ అద్యాపకులు**

**భూపాలపల్లి జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం**

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 17 మేజర్ న్యూస్:అమెరికా మారథాన్ లో బుర్ర లాస్య గౌడ్ అద్భుత ప్రతిభ కనబరిచింది. అమెరికాలోని అలాభామా స్టేట్స్ హన్స్ విల్ సిటీలో రాకెట్ సిటి మారథాన్ 21 కిలో మీటర్ల






విభాగంలో మెడల్ సాధించింది అమెరికా లో పాల్గొన్న ఏకైక తెలంగాణ అమ్మాయి లాస్య గౌడ్ నిలిచింది గతంలో లాస్య గౌడ్ అమెరికాలోని మీనా సోటా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడంతో పాటు తెలంగాణ అండర్ 19 క్రికెట్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది ఈ సందర్భంగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఫోన్ లో అభినందనలను తెలిపారు వీరితోపాటు బి అర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జి ఎం అర్ ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతమ్ రెడ్డి,సింగరేణి స్పోర్ట్స్ సూపర్ వైజర్ పర్సన్ శ్రీనివాస్,అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పొక్కూరి చిన రాజయ్య, పూతల సమ్మయ్య క్రికెట్ కోచ్ శ్రీనివాస్ లు అభినందించారు.

# నెక్కొండ మండలంలో భారీగా పోలింగ్

**87.5% పోలింగ్ నమోదు**

**అత్యధికంగా 93.6 శాతం చెరువు ముందరి తండా, బొల్లికొండలో**

**అత్యల్పంగా నెక్కొండలో 81.3 శాతం**

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్, సీఈవో**



నెక్కొండ డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): నెక్కొండ మండలంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో బుధవారం 34 గ్రామాలలో






ఎన్నికలు జరిగాయి. మండలంలోని 39 గ్రామపంచాయతీలో గాను ఇప్పటికే ఐదు గ్రామపంచాయతీలలో ఏకగ్రీవంగా అభ్యర్థులు ఎన్నికవ్వగా మిగిలిన పంచాయతీలకు నిర్వహించిన ఎన్నికల్లో 87.5% ఓటింగ్ జరిగింది. నెక్కొండ మండలంలో 43,593 మంది ఓటర్లకు గాను 38,152 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో బొల్లికొండ చెరువుముందరి తండాలలో అత్యధికంగా 93.6% ఓటింగ్ నమోదు అవ్వగా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీలో అత్యల్పంగా 81.3% నమోదయింది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, ఎమ్మార్ తహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో లావణ్య తదితరులు సందర్శించారు. పోలింగ్ సరళిని పరిశీలించారు.



## వయో వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూర్యచంద్రకళ**

**కలెక్టరేట్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం**



ములుగు, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య : వయో వృద్ధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టరిత్యా చర్యలు తప్పవని, వారి ఆస్తులను తిరిగి జప్తుచేసి వృద్ధుల పేర రిజిస్టర్ చేయబడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వీ.పీ.సూర్యచంద్రకళ స్పష్టం చేశారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు న్యాయ సహాయం అందించేందుకు ములుగు కలెక్టర్ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ను జడ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయో వృద్ధులను నిర్లక్ష్యం చేయడం, వారి సంరక్షణ బాధ్యతను విస్మరించడం వంటి అంశాలపై న్యాయ సహాయం అవసరమైన వారు ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ను సంప్రదించవచ్చని తెలిపారు. అదేవిధంగా వయోవృద్ధుల సంక్షేమ చట్టం గురించి వివరించి, చట్టపరమైన హక్కులు, రక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి.కన్నయ్య లాల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమాదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్.వేణుగోపాల చారి, ప్రధాన కార్యదర్శి ఆర్.భిక్షపతి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యుడు మేకల మహేందర్, బానోత్ స్వామిదాస్, ప్యానెల్ లాయర్ దామల్ల సుధాకర్, న్యాయవాదులు పూజారి రవికుమార్, పారా లీగల్ వాలంటీర్ ఎన్.బాబు, డీఎల్ఎస్ఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పరిశీలించిన డి ప్రశాంత్ కుమార్

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్: మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ కుమార్ వెంకటాపురం మండలం లోని జెడ్ పి హెచ్ ఎస్, రంగరాజపురం కాలనీ, ఉప్పెడు వీరాపురం, టేకుల బోరు, పాత్ర పురం, వీరభద్రవరం, రామచంద్రపురం






గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆయన వివరించారు.







## చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకొని వ్యక్తి మృతి



రేగొండ, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కనిపర్తి గ్రామంలో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కనిపర్తి గ్రామానికి చెందిన మునిగాల రాజు (30) కులవృత్తి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. రోజువారీ పనిలో భాగంగా బుధవారం చేపలు పట్టేందుకు చలివాగు వద్దకు వెళ్లిన రాజు, ప్రమాదవశాత్తు వలలో చిక్కుకొని నీటిలో మునిగి మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదురాలు మునిగాల అనూష ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేగొండ ఎస్సై రాజేష్ తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు



## ఘనంగా పెన్షనర్స్ డే

రాయపర్తి డిసెంబర్ 17(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలో మండల పెన్షన్ సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్లు,ఫ్యామిలీ పెన్షనర్లు తుమ్మల ఎల్లయ్య, పెదవుని ప్రేమనిల,సోమలక్ష్మి,మురలచారి లను సంఘం అధ్యక్షుడు ఎండి ఉస్మాన్,ప్రధాన కార్యదర్శి రావుల భాస్కరరావు శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎస్ నకార ఆధ్వర్యంలో పెన్షనర్లు గౌరవప్రదంగా బ్రతికేందుకు 1982 డిసెంబర్ 17న సుప్రీంకోర్టులో సాధించిన ఘనవిజయం స్పూర్తిదాయకమైనదని పెన్షనర్లకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షులు ఆకుల నరేందర్ రావు ఎండి రహీం ప్రేమలీల భాగ్యలక్ష్మి ఉప్పు రామ్మూర్తి తదితర సీనియర్ పెన్షనర్లు పాల్గొన్నారు

## కాశిందేవిపేటలో ఆ రెండు వార్డుల ఓట్ల లెక్కింపు చేయండి

### సర్పంచ్ అభ్యర్థిని కలెక్టర్ కు ఫిర్యాదు

ములుగు, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ సూర్య : రెండో విడత ఎన్నికల్లో భాగంగా ములుగు మండలం కాశిందేవిపేటలో జరిగిన కౌంటింగ్ ప్రక్రియలో రెండు వార్డుల బాక్సులను లెక్కించలేదని, ఆ బాక్సులను వెంటనే లెక్కించాలని కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థిని దేవరనేని రమాదేవి సుధాకర్ రావు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కు ఫిర్యాదు చేశారు. ఈ నెల 14న పోలింగ్ జరగగా 15న ఫిర్యాదు చేశారు. కాశిందేవిపేటలో మొత్తం 10వార్డులు ఉండగా 2777 వోటర్లు ఉన్నారు. రెండో విడత పోలింగ్ లో భాగంగా కాశిందేవిపేటలో బీఆర్ఎస్ తరఫున వాంకుడోతు నిరోష అమర్సింగ్, కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా ఎండీ.రజియా అహ్మద్ పాషా, కాంగ్రెస్ పార్టీ తరఫున దేవరనేని రమాదేవిలతోపాటు ఇడిపెండెంట్ గా జన్ను దివ్య దినేష్ బరిలో నిలిచారు. 10వార్డుల్లో 4, 8వార్డు సభ్యులు మర్రి రాజు, అజిత్ పాషా ఏకగ్రీవం అయ్యారు. ఆ రెండు వార్డుల్లో సర్పంచ్ స్థానానికి ఓట్లు పడ్డాయి. అయితే మొత్తం 1914ఓట్లు పోలవగా ఏకగ్రీవం అయిన వార్డు స్థానాల్లోని సర్పంచ్ ఓట్లు లెక్కించకుండా మిగిలిన ఓట్లు లెక్కించి బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించినట్లు కాంగ్రెస్ అభ్యర్థిని రమాదేవి ఆరోపించారు. ఈ విషయాన్ని ఆర్వోకు వివరించినా కూడా పట్టించుకోలేదని ఫిర్యాదు చేశారు. అభ్యర్థనను స్వీకరించి ఆ రెండు వార్డులను తిరిగి లెక్కించాలని రమాదేవి కోరారు. ఆ రెండు బాక్సుల్లో మొత్తం 459ఓట్లు ఉన్నాయన్నారు. కలెక్టర్ స్పందించి తిరిగి లెక్కించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, లెక్కింపు సజావుగానే జరిగిందని ఎంపీడీవో వివరించారు.

# అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసుకోవద్దు



## తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీ సాయి శ్రీ



వరంగల్ ,డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య: అపరిచిత వ్యక్తులు, సామాజిక మాధ్యమాల్లో గాని తమ వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసుకోవద్దని సైబర్ సెక్యూరిటీ ఎస్పీ సాయి శ్రీ తెలిపారు. ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' కార్యక్రమంలో భాగంగా సైబర్ సెక్యూరిటీవి వరంగల్ కమిషన్ విభాగం ఆధ్వర్యంలో బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సైబర్ సెక్యూరిటీవింగ్ డైరెక్టర్ షికా గోయల్ ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా సైబర్ నేరాలపై ప్రజలతో పాటు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. డిజిటల్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరిగా ఉండాలని తెలుపుతూ, డిజిటల్ అరెస్ట్, లోన్ యాప్ లు, పెట్టుబడి మోసాలు, మ్యాట్రిమోనీ,ట్రేడింగ్ యాప్స్ ద్వారా సైబర్ నేరగాళ్ళు ఏవిధంగా మోసాలకు పాల్పడటం జరుగుతుంది. అలాగే ఇలాంటి సైబర్ మోసగాళ్ల భారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఎస్పీ వివరించడంతో పాటు, ఒక వేళ ఎవరైనా సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోతే తక్షణమే 1930 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అదేవిధంగా వెబ్ సైట్ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు . సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోయిన అనంతరం చర్యలు తీసుకోవడం కాకుండా వారి మోసపోకుండా ముందుగానే మీరు అప్రమత్తంగా ఉంటే ఇలాంటి సైబర్ నేరాలకు చెక్ పెట్టగలమని ఎస్పీ తెలిపారు. అనంతరం సైబర్ నేరాల పట్ల ఏవిధంగా అప్రమత్తం ఉండాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం సైబర్ సెక్యూరిటీ వింగ్ వరంగల్ విభాగం డీ. ఎస్పీ గిరికుమార్, ఇన్స్ స్పెక్టర్లు యాసిన్,అశోక్ కుమార్,కళాశాల ప్రిన్స్ పాల్ ప్రకాష్, ఎస్. ఐలు చరణ్ కుమార్, శివ కుమార్, ఎస్.బి.ఐ ప్రాంతీయ మేనేజర్ అబ్దుల్ రహీమ్ షేక్, తో పాటు కళాశాల హెచ్.ఓ. డి లు ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నాగేంద్రస్వామిని దర్శించుకున్న టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్



గీసుకొండ డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య)ఊకల్ నాగసుబ్రహ్మణ్యస్వామిని టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ స్థలపురాణం,విశిష్టత గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ తీగెల రాజేష్,ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సూదర్శనాచార్యులు,భక్తులు పాల్గొన్నారు.

## ఓబులాపురం గ్రామాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా సర్పంచ్ దొంతమల్ల సంతోష్



జఫర్ ఘడ్, డిసెంబర్ 17,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోఇటీవల జరిగిన మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దొంతుమల్ల సంతోష్ 400 పై చిలుకు ఓట్లతో ప్రత్యర్థిపై భారీ మెజారిటీతో గెలుపొందారు .ఈ సందర్భంగా గురువారం సర్పంచ్ మాట్లాడుతూ తాను గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని గ్రామంలో అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీ నిధులను సద్వినియోగం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తానని పేర్కొన్నారు.గ్రామంలో విద్యుత్ దీపాలు,మంచి నీటి,పారిశుద్ధ్య సమస్య లేకుండ చూస్తాన్నారు.తనను నిండు మనస్సుతో ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పంచాయితీ ఎన్నికలు వాజేడు లో కాంగ్రెస్ దే హవా

వాజేడు డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య ములుగు జిల్లా వాజేడు మండలంలోని పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని1. టేకులగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా చిడెం బాలకృష్ణ కాంగ్రెస్ 2. చండుపట్ల పంచాయతీ సర్పంచ్ గా అనుమల సంధ్యా రాణి కాంగ్రెస్ 3 .కృష్ణాపురం సర్పంచ్ గా పునేమ్ విజయబాబు కాంగ్రెస్ 4. పేరూర్ సర్పంచ్ గోడ్డే సరోజినీ దేవి కాంగ్రెస్ రెబెల్ 5. అయ్యవారి పేట సర్పంచ్ గా మడకం బెణిని బి ఆర్ ఎస్ 6. ధర్మవరం సర్పంచ్ గా కాక సుమతీ కాంగ్రెస్ 7 చింతూరు సర్పంచ్ గా తెల్లం సుమంజలి బి ఆర్ ఎస్ 8. చెరుకుర్ సర్పంచ్ గా వాసం రాజబాబు కాంగ్రెస్ 9.పెద్దగొల్లగూడెం సర్పంచ్ గా బీరబోయిన పార్వతి గుమ్మడి బి ఆర్ ఎస్ 10గుమ్మడి దొడ్డి సర్పంచ్ గా బోడెబోయిన భరత్ కాంగ్రెస్ 11 దులపురం సర్పంచ్ గా విజయ లక్ష్మి 12కొంగల సర్పంచ్ గా అలం కల్యాణి కాంగ్రెస్ 13 మురుమురు సర్పంచ్ గా మడకం సుభద్ర కాంగ్రెస్ 14వాజేడు నాగరం సర్పంచ్ గా బోడెబోయిన స్వరూప కాంగ్రెస్ 15 .పూసుర్ డబ్బాకట్ల సుమన్ కాంగ్రెస్ 16. చీకుపల్లి సర్పంచ్ గా గొంది సత్యనారాయణ ఇండిపెండెంట్ 17.ఎడ్జర్లపల్లి సర్పంచ్ గా అట్టాం మమత బీ జె పి లు గెలుపొన్నదారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



మల్హర్, డిసెంబర్ 17 మేజర్ న్యూస్ సూర్య :మూడో దశ గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పలు మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.మహాముత్తారం మండలంలోని పోలింగ్ కేంద్రాన్ని, అలాగే వజినేపల్లి గ్రామ పంచాయితీలోని పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం కాటారం మండలంలోని చింతకాని గ్రామ పంచాయితీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయితీ పోలింగ్ కేంద్రం, మల్హరావు మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయితీ పోలింగ్ కేంద్రాలను కూడా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ అశోక్ కుమార్ పోలింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఓట్లు లెక్కింపు కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



## కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షుడి ఎన్నిక

చిట్యాల, డిసెంబర్ 17 మేజర్ న్యూస్: మండలంలోని నవాబుపేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షనిగా మోత్కూరు సాయికృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నట్లు గ్రామ పరిశీలికులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలకల రాయకుమురు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొకిరాల మధు వంశీకృష్ణ, మాజీ సర్పంచ్ సాయిసుధ రత్నాకర్ రెడ్డి, సర్పంచ్ పర్లపెల్లి రవి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి పింగిళి జ్యోతి, సీనియర్ నాయకులు కాల్వ లక్ష్మారెడ్డి, చింతనిప్పుల మధు, తీగల నాగరాజు, పింగిలి సతీష్, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి చేప పిల్లలు పంపిణీ చేసిన ప్రభుత్వం

- సొసైటీ అధ్యక్షులు బండారి మల్లయ్య,బత్తిని వెంకన్న
- నైనాల,ఎర్రబెల్లిగూడెం,మేచరాజుపల్లి గ్రామాలలో ఉచిత చేప పిల్లల పంపిణీ



నెల్లికుదురు డిసెంబర్ 17 మేజర్ న్యూస్(సూర్య) : మత్స్యకారులను అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం పనిచేస్తుందని ఎర్రబెల్లి గూడెం సొసైటీ అధ్యక్షులు బండారి మల్లయ్య అన్నారు. బుధవారం మండలంలోని నైనాలలో90 వేలు,ఎర్రబెల్లి గూడెంలో 98000, మేచరాజుపల్లి లో రెండు లక్షల6000 చేపపిల్లలను మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగాపంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లయ్య వెంకన్న వేరువేరుగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్స్యకా రులను అభివృద్ధి చేసేందుకే చేపపిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా నాయకులు కొత్తూరు రమేష్, మోప జిల్లా ప్రధాన కార్యదర్శి నైనాల మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి తోట రమేష్, మత్స్యశాఖఫీల్డ్ అసిస్టెంట్లు తూర్పాట ి విష్ణు, డి.శ్రీనివాస్,శెట్టి రాజు నైనాలమత్స్య సొసైటీ గ్రామ అధ్యక్షులు బత్తినివెంకన్న, ఉపాధ్యక్షులు నారబోయిన వెంకన్న, ముదిరాజ్, మాజీఅధ్యక్షులు నారబోయిన మల్లయ్య, డైరెక్టర్ తోట యాకయ్య,సురేష్,ఎర్రబెల్లి గూడెం ఉపాధ్యక్షులు భూముల ఉప్పలయ్య, యాటకాని శ్రీను,జెన్న యాకయ్య, బండారు ఉప్పలయ్య, కొత్తూరు రమేష్, యాటకాని సారయ్య నాయకులు తోట వీరస్వామి,వెంకన్న తో పాటు పాల్గొన్నారు.





# బిల్లనాయక్ తండ యువకుడి అరుదైన ఘనత

## - క్యాన్సర్‌పై పరిశోధనతో డాక్టర్ మాలోతు రామ్మోహన్

నల్లబెల్లి డిసెంబర్ 17 సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ గ్రామీణ ప్రాంతం నుండి అంతర్జాతీయ స్థాయికి చేరే ప్రతిభావంతులు ఎంతమంది ఉన్నారనే పాఠాన్ని మళ్లీ ఒకసారి బిల్లనాయక్ తండ యువకుడు డాక్టర్ మాలోతు రామ్మోహన్ నిరూపించారు. మారుమూల తండలోని సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన, కష్టాన్ని మాత్రమే మూలధనంగా చేసుకొని రసాయన శాస్త్ర రంగంలో అపూర్వ విజయాన్ని అందు కున్నారు.గ్రామీణ మూలాల నుండి శాస్త్రీయ మైలురాయికి నల్లబెల్లి మండలం బిల్లా నాయక్ తండ ఆయన పుట్టిపెరిగిన ఊరు. కుటుంబ పరిస్థితులు సాధారణమైనప్పటికీ, విద్యాభ్యాసంపై ఆయనకు ఉన్న తపన ఎప్పుడూ తగ్గలేదు. స్థానిక పాఠశాలలో ప్రాథమిక విద్య పూర్తిచేసి, ఆపై ఉన్నత విద్యకు నర్సంపేట, హైదరాబాద్‌లలో ప్రగతి సాధించారు. ఈ ప్రయాణంలో అనేక అడ్డంకులు ఎదురైనా, పట్టుదలతో ముందుకు సాగారు.క్యాన్సర్‌పై కొత్త దారులుఉస్మానియా



విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ గంగాధర్ థలారి మార్గదర్శకత్వంలో రామ్మోహన్ చేసిన పరిశోధన శాస్త్రీయ వర్గాల్లో విశేషంగా ప్రశంసలు అందుకుంటోంది. ఆయన రూపొందించిన "థయాజోల్–టెట్రా హైడ్రోపై రిడిన్, నికోటినమైడ్, థయాజోల్–టెట్రాహైడ్రోపె రిడిన్–పైరిడిన్ అనలాగ్‌లు" క్యాన్సర్ నిరోధక ఏజెంట్లుగా పనిచేసే సామర్థ్యాన్ని విశ్లేషించే దిశగా కొత్త అధ్యాయం తెరిచాయి. ఈ ప్రయోగాత్మక ఫలితాలు భవిష్యత్‌లో ఔషధ పరిశోధనలకు మార్గదర్శకంగా ఉండే అవకాశముందని నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. కుటుంబం, గురువు, పట్టుదల – విజయం వెనుక మూలాలు రామ్మోహన్ విజయంలో ఆయన కుటుంబం మదతు కీలకం. కుటుంబసభ్యుల ప్రోత్సాహం, గురువు మార్గనిర్దేశం, మరియు తన కృషి కలిసినపుడే ఈ స్థాయికి ఎదగగలిగానని ఆయన చెబుతున్నారు. "గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత కూడా ఉన్నత సాధన చేయగలదనే నమ్మకాన్నే ఈ విజయం మరింత బలపరుస్తుంది" అని ఆయన అన్నారు.యువతకు ప్రేరణగా మారిన రామ్మోహన్‌ఈ విజయంతో బిల్లనాయక్ తండలో ఆనందం నెలకొంది. స్థానికులు, ఉపాధ్యాయులు ఆయనపై గర్వం వ్యక్తం చేస్తున్నారు. ఒక మారుమూల గ్రామంలో పుట్టి, ప్రపంచ శాస్త్రీయ వేదికపై తెలుగు యువకుడు పేరు నిలపడమే ఈ తరం యువతకు ప్రేరణగా నిలుస్తోంది. విద్యతో మార్పు సాధించవచ్చని రామ్మోహన్ చూపించిన ఈ ఉదాహరణ, గ్రామీణ ప్రాంత యవతలో కొత్త ఆశలు నింపుతోంది.అమ్మ నాన్న మలోత్ సరోజన, రతన్ సింగ్ అన్నయ్యలు రవీందర్ నాయక్, మహేందర్ నాయక్ అక్కయ్య కస్తూరీ బాయి, భార్య అపర్ణ యొక్క సహకారం తో పిహెచ్‌డి పూర్తి చేశాను.

# క్రీడలు మానసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

- ప్రిన్సిపల్ ఉపేందర్ రావు
- ఘనంగా ముగిసిన మండల బ్లాక్ లెవెల్ క్రీడలు



నెల్లికుదురు డిసెంబర్ 17మేజర్ న్యూస్(సూర్య) క్రీడలు,మానసిక శారీరకద్రుడత్వాన్ని పెంచుతాయని ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రావుఅన్నారు. మేరా యువ భారత్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన నెల్లికుదురు మండల్ బ్లాక్ లెవెల్ క్రీడలు విజయవంతంగా ముగిశాయని,ఈ క్రీడలలో బాలురకబడ్డీవిభాగంలోతెలంగాణఆదర్శ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని గెల్చుకున్నారు.ఆదర్శకళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్రావు మాట్లాడుతూ నిజజీవితంలో క్రీడలుఎంతో దోహదపడతాయని మానసికంగాశారీరకంగాధృడత్వాన్నిపెంపొందించడానికి, క్రీడలు తోడ్పడ తాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అలా చేసినప్పుడే భవిష్యత్తులో ముందడుగు వేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురయ్య,మేరా యువ భారత్ జిల్లాయూత్ కోఆర్డినేటర్ ధరావత్ రాజేందర్ నాయక్ అధ్యాపకులు కుటుంబరావు, సక్రం రాథోడ్, జ్యోతి,అంజూమ్ సుల్తానా,నవీన్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అభినందనలు

- మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్



లింగాలఘణపురం డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల పరిధిలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన బిఆర్ఎస్ సర్పంచ్‌లను మరియు వార్డు సభ్యులను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్ హృదయపూర్వకముగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : ఎన్నికైన సర్పంచ్‌లకు మండల పార్టీ తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందుతాయి.గ్రామ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం ప్రజల చెంతనే ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు



జనగామ టౌన్ డిసెంబర్ 17మేజర్ న్యూస్ సూర్య : జనగామ పట్టణంలో స్థానిక చెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస ప్రారంభం సందర్భంగా జనగామ స్థానిక వార్డు మరియు జనగామ పట్టణ మహిళలు పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు మరియు తీర్థ.ప్రసాదం స్వికరించి స్వామి వారి కృప కరుణ కటాక్షం ఎప్పుడు ఎలావేళల అందరి పై ఉండాలని ఆశీర్వధించిన అయ్యగారు

# మాకు రోడ్డు సౌకర్యం కల్పించరూ

- ప్రభుత్వ భూమిలో రోడ్డు తీస్తే ప్రజలపై అక్రమ కేసులు
- ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలి
- కేటీఆర్ కాలనీ ప్రజలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి
- కేటీఆర్ కాలనీ వ్యవస్థాపకులు కోండ్ర ఎల్లయ్య మాదిగ



మహబూబాబాద్ డిసెంబర్ 17మేజర్ న్యూస్ (సూర్య): శీనన్న.. సీతక్క.. బలరామన్న..మురళీలన్న..మా కాలనీ రోడ్డు సమస్యను పట్టించుకోరూ..అంటూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేటిఆర్ కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు.బుధవారం మాకు రోడ్డు సౌకర్యం రోడ్డు కల్పించాలని నిరసన తెలిపారు.గత పది సంవత్సరాల క్రితం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పడిన కేటీఆర్ కాలనీకి రోడ్డు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఓ ప్రైవేట్ వ్యక్తికి చెందిన భూమిలో నుండి తాత్కాలిక రహదారి ఉన్నప్పటికీ, వారు ఇంటి నిర్మాణం కోసం తాత్కాలిక రోడ్డును మూసి వేయడం జరిగింది.అయితే కేటీఆర్ కాలనీకి అనుకొని ఉన్న సర్వే నెంబర్ 281/58, 281/ 4 ప్రభుత్వ భూమిలోని తమకు రహదారి సౌకర్యం కల్పించాలని,గత బిఆర్ ఎస్ ప్రభుత్వ కానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే,ఎంపీ, మంత్రులకు, కలెక్టర్,రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఏ ఒక్క ప్రజా ప్రతినిధి కానీ,అధికారులు కాని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విస్తు పోయిన కాలనీ ప్రజలు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం భూమిలో రోడ్డు నిర్మాణం చేసుకున్నందుకు ఆ కాలనీ నాయకుల పై ప్రజల పై ఎలాంటి విచారణ లేకుండానే అక్రమ కేసులు నమోదు చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ , మంత్రులు,అధికారులు చొరవ తీసుకొని తమకు రోడ్డు సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు.

**ప్రజలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి... కేటీఆర్ కాలనీ వ్యవస్థాపకులు కోంద్ర ఎల్లయ్య మాదిగ..**



తమకు నడవడానికి రహదారి సౌకర్యం లేక మా కాలనీకి అనుకొని ఉన్న 281/58 మరియు 281/4 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో నుండి రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసుకుంటే కాలనీవాసులపై, నాయకులు పై అక్రమ కేసులు పెట్టారని, తక్షణమే పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి పేదల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. అది ప్రభుత్వ భూమి కాదు ప్రైవేటు భూమి అని రెవిన్యూ అధికారుల తేల్చితే తామే స్వచ్ఛందంగా తప్పుకుంటామని అన్నారు.లేకుంటే అధికారులు తమకు రోడ్డు మార్గాన్ని చూపించాలని కోరారు.

**ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలి... నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పులి శ్రీను..**

స్థానిక ప్రజా ప్రతినిధులు కేటీఆర్ కాలనీ ప్రజలు



ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను పరిష్కరించాలని అన్నారు.గత పది సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గత వారం రోజులు క్రితం ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణం చేసుకున్నప్పటికీ పోలీసులు తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. తక్షణమే ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రులు చొరవ చూపి రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.

## ఆత్మకూరులో 87.43 శాతం పోలింగ్ నమోదు

### - మండల ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి

ఆత్మకూరు డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలలో ఆత్మకూరు మండల వ్యాప్తంగా బుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో మొత్తం 28 వేల 416 ఓటర్లు ఉండగా 87.43 శాతం పోలైనట్లు స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో ఎం.శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. వివరా ల్లోకి వెళితే అగ్రహంపహాడ్ 1221 ఓటర్లు ఉండగా1111 పోలైనట్లు అక్కంపేట 3006 ఓటర్లు ఉండగా2687 పోల్ అయినట్లు. ఆత్మకూరు 5776 ఓటర్లు ఉండగా 4838 ఓట్లు పోలయినట్లు .చవుళ్ళ పెల్లి 1711 ఓట్లు ఉండగా 1598 ఓట్లు పోలయినట్లు .గుడెప్పాడు 1703 ఓట్లు ఉండగా 1483 ఓట్లు పోలయినట్లు .హౌస్ బుజుర్గ్ 1193 ఓట్లు ఉండగా 1109 పోలైనట్లు ,కామారం1091 ఓట్లు ఉండగా 981 పోలైనట్లు ,కటక్షాపూరు 805 ఓటర్లు ఉండగా 774 పోలైనట్లు, కొత్తగట్టు 819 ఓటర్లు ఉండగా 496 పోలైనట్లు ,లింగ మడుగుపల్లి 620 ఓటర్లు ఉండగా 575 పోలైనట్లు ,మల్కపేట 861 ఓటర్లు ఉండగా 793 పోలైనట్లు, నాగయ్య పల్లి 489 ఓటర్లు ఉండగా 455 పోలైనట్లు ,నీరుకుళ్ళ 3686 ఓటర్లు ఉండగా 3069 పోలైనట్లు, పెద్దాపూర్ 3073 ఓటర్లు ఉండగా 2684 పోలైనట్లు ,పెంచికలపేట 2221 ఓటర్లు ఉండగా 1801 పోలైనట్లు ,మరియు తిరుమలగిరి 441 ఓటర్లు ఉండగా 390 పోలైనట్లు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఇందులో అత్యధిక శాతం 96.02 కటాక్షపురం కాగా అతి తక్కువ శాతం 81.09 పెంచికలపేటలో పోలింగ్ నామోదు అయినట్లు ఎంపీడీవో తెలిపారు.

## సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాలలో రక్తదాన శిబిరం





హాసన్‌పర్తి, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య). రెడ్ క్రాస్ సొసైటీ హనంకొండ ఆధ్వర్యంలో బుధవారం సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో రక్తదానాన్ని నిర్వహించారు. దాదాపు 72 మంది ఫార్మసీ విద్యార్థినీ విద్యార్థులు తమ రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ బ్రాంచ్ కి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశ్రీ దొరికే మాట్లాడుతూ..తమ కళాశాల ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరం ఆరోగ్య క్యాంపులు నిర్వహిస్తూ సమాజ సేవలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఎందరో అనారోగ్యంతో, ప్రమాదాలతో రక్తం అవసరం కోసం ప్రాదేపడుతున్నారని రక్తదానం అనేది ప్రతి పౌరుడు ప్రతి విద్యార్థి తమ బాధ్యతగా సంవత్సరానికి ఒక్కసారైనా ఒక్క యూనిట్ రక్తాన్ని రెడ్ క్రాస్ లాంటి సంస్థలకు దానంగా ఇస్తే ఎంతోమందిని రక్షించిన వారు అవుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ జై కిషన్ రావ్, సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కామారంలో బారాస బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తోట లక్ష్మి ఘన విజయం



ఆత్మకూరు డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం మూడవ విడత చివరి విడతగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఆత్మకూరు మండలం కామారం గ్రామంలో బారాస బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తోట లక్ష్మి కుమారస్వామి ఘన విజయం సాధించారు. 8 వార్డు నంబర్లకు గాను 5 వార్డ్ నెంబర్లు కాంగ్రెస్ కైవసం చేసుకోగా మూడు వార్డ్ నెంబర్లు బారాస కైవసం చేసుకున్నట్టు తెలిసింది.

## ఈ నెల 22 న సర్పంచ్, వార్డు సభ్యుల పదవి ప్రమాణ స్వీకారం

### - జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




లింగాలఘణపురం డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రంలో 21 గ్రామ పంచాయతీలలో ఎన్నికయిన సర్పంచ్లు 22న ప్రమాణ స్వీకారానికి సిద్ధంగా ఉండాలని,మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ఈ నెల 22 వ తేదీన ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, వార్డ్ లుగా గెలుపొందిన అభ్యర్థుల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇందుకు సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేయాలిసిందిగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# వేములపల్లిలో ఘనంగా ఏసుక్రీస్తు మినీ జన్మదిన వేడుకలు

### - క్రీస్తు సిలువ సహవాస సంఘం(సివోఎఫ్) ఆధ్వర్యంలో







దంతాలపల్లి,డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వేములపల్లి గ్రామంలో క్రీస్తు సిలువ సహవాస సంఘం బిషప్ ఎలిషా బాబు సూచనల మేరకు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.పాస్టర్ జోసెఫ్,పాత్రికేయులు సంఘ విశ్వాసులు పంతం విజయేందర్(జాషువా) పాల్గొని మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు భూమి పై జన్మించి ప్రజల పాప నిమిత్తమై అనేక రకాలుగా రోమన్ సామ్రాజ్య అధికారంతో చిత్ర హింసలకు గురై సిలువ పై మరణం పొంది మళ్లీ సజీవుడుగా లేచిన గొప్ప దేవుడు యేసు క్రీస్తు అన్నారు.ఆయన జన్మదిన వేడుకలకు గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.అంతే కాకుండా కేకును కట్ చేసి ప్రజలకు జన్మదిన వేడుకలను తెలియపరుస్తూ సువార్తను ప్రకటించి యేసు క్రీస్తు ద్వారానే నిత్యజీవము ఉందని ప్రతి ఒక్కరు కూడా దేవుడు నమ్ముకొని పరలోకం చేరుకోవాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుమ్మడవెల్లి పర్శయ్య, పంతం వెంకటవీరయ్య, గుమ్మడవెల్లి లక్ష్మణ్,గుమ్మడవెల్లి రామయ్య,వెంకన్న,శ్రీను ఎల్లయ్య,మేరీ ఎఫ్సీబా, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మిలటరీ దంపతులు





దేవరుప్పుల డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మూడవ విడత స్థానిక సంస్థల (సర్పంచ్) ఎన్నికల్లో బాగంగా బుధవారం తమ స్వగ్రామం దేవరుప్పులలో మిలటరీ దంపతులు నీరటి సుధాకర్ - జ్యోతి, యామ ఆంజనేయులు - రాజేశ్వరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తి నింపడానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. గ్రామాలలో సిద్ధాంతపరంగా ఓట్లు అభ్యర్థించి ఎటువంటి ఘర్షణలకు తావు ఇవ్వకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని అన్నారు.

## కొత్తగట్టు సర్పంచ్ గా సావడి అప్పారావు





ఆత్మకూరు డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం మూడవ ది చివరి విడతగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామంలో సావడి అప్పారావు (ప్రేమ్ చందు )ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ప్రేమ్ చందు మాట్లాడుతూ గ్రామ ప్రజలను ఉద్దేశించి ఈ విజయం గ్రామ ప్రజలకు అంకితం అన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ అభినందనలు

### - మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు శివ కుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి





లింగాలఘణపురం డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల పరిధిలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్‌లను మరియు వార్డు సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు శివ కుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి హృదయ పూర్వకముగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : ఎన్నికైన సర్పంచ్‌లకు కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందుతాయి.గ్రామ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం ప్రజల చెంతనే ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో జరుగుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు శివ కుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# వెన్నాకుల ముంగిట్లో అయ్యప్ప పడిపూజ

### - పుట్టినరోజు సందర్భంగా అయ్యప్పస్వామిలకు బిక్ష



నెల్లికుదురు డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య) : 50 వసంతాల వేడుకనుఅయ్యప్ప స్వాములతో కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందనిబిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్ అన్నారు. బుధవారంమండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ వెన్నాకుల వాణి బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ దంపతుల స్వగృహంలోశ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప పడిపూజను వెంకటాచారి గురుస్వామి మంత్రోఛరణతో అభిషేకాలతో ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో, కావటి కొమురయ్య గురుస్వామి, మాదారపు మధు భజనలు కీర్తనలతోవారిఇంటి ప్రాంగణం మార్మోగింది. అనంతరం అయ్యప్ప స్వాములకు బిక్షనిర్వహించి,స్వాములఆశీర్వాదం తీసుకున్నారు. అయ్యప్ప స్వామికృపతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని స్వాములు దీవించారు.ఈ కార్యక్రమంలో సింగరం నాగేంద్రప్రసాద్ గురు స్వామి, కందగట్లఈశ్వర్,కావటిపిచ్చయ్య,కందగట్ల వెంకటేష్, కుటుంబ సభ్యులుబచ్చు నాగేశ్వరరావు, వెన్నాకుల శ్రీను, కొమురవెల్లి సంతోష్, వెన్నాకుల మహేష్ తదితరులు పూజలో పాల్గొన్నారు. అనంతరంబిఆర్ఎస్ గ్రామపట్టణ ప్రధాన కార్యదర్శి వరిపల్లి వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు సాయి,మల్లంయాకయ్య,మద్ది వెంకన్న, తదితర నాయకులు శ్రీనివాస్‌కి శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు



దేవరుప్పుల డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఉదయం జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తమ స్వంత గ్రామం అయిన దేవరుప్పుల మండలం పెద్దమాడుర్ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఆయన క్యూలైన్‌లో నిలబడి ఓటు వేశారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.

# ప్లకార్డులతో ప్రదర్శన

కేసముద్రం,డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో 66 ఫీట్ల విస్తరణలోనే రోడ్డుకి ఇరువైపులా అండర్ డ్రైనేజీ పైపులు ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే సెంటర్లో అఖిలపక్ష రాజకీయ పార్టీ లు,ఏఐసీటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్ల కార్డ్స్ ప్రదర్శనతో తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంసిపిఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, సిపిఎం పార్టీ మండల నాయకులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొబ్బల యాకుబ్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆవుల కటయ్య లు మాట్లాడుతూ.. కేసముద్రం మండల కేంద్రంలో ఇప్పుడు జరిగిన 66 ఫీట్లు రోడ్ల విస్తరణ జరిగిన దానిలోనే రోడ్డుకు ఇరువైపులా అండర్ డ్రైనేజ్ పైపులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు.దీని మూలంగా రోడ్డుకు ఇరువైపులా ఎటువంటి ఇండ్లు పోకుండా



ఉంటాయని, అంతేకాకుండా దుర్గంధం, దోమలు,ఈగలు లాంటివి రాకుండా ఉంటుందని వారు అన్నారు. విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని వారు కోరారు.అదేవిధంగా కేసముద్రం మండల కేంద్రానికి చుట్టూ రింగ్ రోడ్లు ఏర్పాటు చేయాలని ఈ విధంగా చేయడం మూలంగా భారీ వాహనాలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడానికి సులువుగా ఉంటుందని,ఆ విధంగా ప్రభుత్వం అట్టి రోడ్లను నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా పరిశీలించా లని, లేనియెడల దశల వారి పోరాటాన్ని చేపడతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఏఐసీటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన చారి,రమణ బోయిన సురేష్, గుగులోతు రాజు,నేరడ వీరస్వామి,గూబ సమ్మయ్య,ఎండి పాషా, జె లక్ష్మయ్య,వీర్ల గోపాల్, బానోత్ శంకర్ రాయ బారపు సురేందర్,ఎండి హబీబ్, బీమా తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా అండర్ బ్రిడ్జి నుండి రాకపోకలు జరిగేలా చూడాలి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్



కేసముద్రం,డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ సెంటర్, తెలంగాణ అమరవీరుల సెంటర్ ఇరువైపుల పట్టణాన్ని కలుపుతూ ఉన్న అండర్ బ్రిడ్జి నుండి రాకపోకలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు శివారపు శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివారపు శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద డ్రైనేజీ పునర్నిర్మాణ పనులు చేస్తున్న కారణంగా ప్రస్తుతం ఉన్న తాత్కాలిక అండర్ బ్రిడ్జిలో మట్టి పోయడం వల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, నూతన అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలై కొత్త అండర్ బ్రిడ్జి నిర్మాణం అయ్యేవరకు అయిన పాత అండర్ బ్రిడ్జిని వినియోగంలోకి తీసుకురావాలని, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని శివారపు శ్రీధర్ డిమాండ్ చేశారు.

## ధర్మశాస్త్ర దేవాలయానికి మైక్‌సెట్ బహూకరించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,పద్మావతి దంపతుల కుమార్తె, వంగల గీత, అల్లుడు అజయ్ రెడ్డి దంపతులు



కేసముద్రం,డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పద్మావతి దంపతుల కుమార్తె, అల్లుడు వంగల గీత, అజయ్ రెడ్డి (అమెరికా) దంపతులు కేసముద్రం లోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయానికి మైక్ సెట్ ఏర్పాటు కొరకు రూ.40118 బహుక రించగా బుధవారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా అట్టి నగదును ఆలయ కమిటీ చైర్మన్ ఓలం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి పోలేపల్లి యాకూబ్ రెడ్డి, ఉపాధ్య క్షులు పెరుమాండ్ల ఎల్లా గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ ఆర్టిఏ సభ్యులు రావుల మురళి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిదురాల వసంతరావు,సీనియర్ గురుస్వాములు వేముల వెంకటేశ్వర రెడ్డి ,కీర్తి సుధాకర్, వివిధ గ్రామాల గురు స్వాములు, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

## గురుస్వామి గాంతి వెంకట రెడ్డి చేతుల మీదుగా స్వాములకు ఇరుముడి ధారణ



కేసముద్రం,డిసెంబర్ 17, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం గ్రామంలో శ్రీ మహా గణపతి కుటీరం స్వాములు 41 రోజులు అయ్యప్ప స్వామి దీక్ష పూర్తిచేసుకుని స్థానిక శివ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గురు స్వామి గాంతి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 9.00 గంటలకు మాల ధరించిన స్వాముల కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్వాములకు ఇరుముడి ధారణ చేశారు. అనంతరం మాసాడి శ్రీనివాస్,వినోద దంపతులు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. తదుపరి కేసముద్రం విలేజ్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి కి, గ్రామదేవత బొడ్రాయికి మొక్కులు చెల్లించి గ్రామ పురవీధుల మీదుగా శరణు ఘోష నామ స్మరణతో నగర సంకీర్తన చేసి శబరిమలై తరలి వెళ్లారు.ఇరుముడి ధారణ స్వాములు గురు స్వాములు కాసాని ఐలయ్య, పలుస రవీందర్ గౌడ్, గాంధీ జ్యోతిందర్ రెడ్డి, కొడకండ్ల ప్రశాంత్ రెడ్డి, గొల్లపల్లి రమేష్, బానోతు లచ్చు ,బెజ్జం సురేష్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి ,సిరికొండ ప్రశాంత్ రెడ్డి, బట్టి వరుణ్ ,పోలేపల్లి మహిపాల్ రెడ్డి ,మాసాడి నవీన్ ,సంజయ్, భరత్ ఇరుముడి ధరించి శబరి యాత్రకు తరలి వెళ్లారు.

## మల్కపేటలో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బుస్స పద్మ ఘనవిజయం

ఆత్మకూరు డిసెంబర్ 17 మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం మూడవ ది చివరి విడతగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఆత్మకూరు మండలం మల్కపేట గ్రామ ంలో కాంగ్రెస్ బల పరిచిన అభ్యర్థి బుస్స పద్మ ఘన విజయం సాధించారు. సమాజ సేవలో ముందు నడిచే బుస్స శివ యొక్క తల్లి బుస్స పద్మ. ఈ సందర్భంగా బుస్స శివ మాట్లాడుతూ గ్రామ ప్రజలను ఉద్దేశించి ఈ విజయం గ్రామ ప్రజలకు అంకితం అన్నారు. తన తండ్రి కీర్తిశేషులు బుస్స సమ్మయ్య గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు చేసిన సేవ ఫలితమే








ఈ విజయం అని భావిస్తున్నాను అన్నారు గ్రామ ప్రజలు స్వీట్లు పంచుకొని తపాసులు కాల్చుకొని సంబరాలు చేసుకున్నారు

## ఈ నెల 19 న మాషుక్ రబ్బాని దర్గాలో గీలాప్ ఉత్సవం




వరంగల్ టౌన్ డిసెంబర్ 17 మేజర్ న్యూస్, ఈ నెల 19న వరంగల్ ఉర్సులోని మాషుక్ రబ్బాని దర్గాలో గీలాప్ ఉత్సవం ప్రారంభమవుతుంది హజ్రత్ ఖాజా మెయిన్‌ఉద్దీన్ హాసన్ సంజరి చేట్ గరీబ్ నవాజ్ గీలాప్ ముబాకర్ నమాజ్ జుమ్మ అనంతరం ఉర్సు దర్గా నుంచి రాత్రి కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు చాదర్ ప్రదర్శన ఉర్సు జాగీర్ రంగశాయిపేట, శంభునిపేట మీదుగా షేక్ జాకీర్ ఇంటి వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా అజ్మీర్ దర్గాకు తీసుకువేళ్లే చాదర్‌కు స్థానికులు పెద్ద సంఖ్యలో కానుకలు అందజేశారు. ఆ తర్వాత ఫాతియా నిర్వహించి భక్తులకు ప్రసాదం అందజేశారు. నవీన్ బాబా, బషిరోద్దిన్, తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు.